చదువు

10 ■ e-mail: edc@eenadu.in

హైదరాబాద్ ఈనాడు

బుధవారం ఆగస్టు 30, 2023

జూ క్యురేటర్ అవ్వాలంటే?

బీఎస్సీ (జువాలజీ) చదివాను. జంతువులంటే చాలా ఇష్టం. జూ క్యురేటర్‌గా పని చేయాలనుంది. దీనికి ఏ అర్హతలుండాలి? – కరుణాకర్

జూ క్యురేటర్‌గా పనిచేయాలంటే, జంతుశాస్త్రం లాంటి సబ్జెక్టులో కనీసం డిగ్రీ చదివి ఉండాలి. వీటితో పాటు జంతు ప్రవర్తన, వన్యప్రాణి నిర్వహణలపై అవగాహన ఉండాలి. జంతువులతో పనిచేసిన అనుభవం కూడా అవసరం. చాలా జంతు ప్రదర్శనశాలలు జువాలజీలో మాస్టర్స్ డిగ్రీ చదివినవారిని క్యురేటర్లుగా నియమించుకొంటున్నాయి. జంతు ప్రవర్తన, ఎవల్యూషనరీ బయాలజీ, జెనెటిక్స్, ఫిజియాలజీ, ఎకాలజీ, మాలిక్యులర్ బయాలజీ సబ్జెక్టులపై కనీస అవగాహన అవసరం. వెటర్నరీ సైన్స్, యానిమల్ ఫీడ్ ప్రొడక్షన్, యానిమల్ బ్రీడింగ్, యానిమల్ వైరసెస్‌లో సర్టిఫికెట్/ డిప్లొమా చేస్తే ఉద్యోగావకాశాలు మెరుగవుతాయి. జూ క్యురేటర్‌గా రాణించాలంటే విషయ పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, శారీరక దార్ఢ్యం, పరిశీలనా శక్తి.. మొదలైన నైపుణ్యాలు అవసరం.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్



దూరవిద్య వేదికగా వైవిధ్య కోర్సులెన్నో!

నేరుగా కాలేజీకి వెళ్లి చదవడం అందరికీ వీలు కాకపోవచ్చు. అలాగే కోరుకున్న కోర్సు దగ్గర లోని విద్యాసంస్థల్లో అందుబాటులో లేకపోవచ్చు. ఉద్యోగం, వ్యాపారం, ఆర్థిక నేపథ్యం, అనారోగ్యం.. ఇలా ఏదైనా కారణంతో చదువులు ఆపేయాల్సిన పరిస్థితి రావచ్చు. వీరంతా దూరవిద్యను వేదికగా చేసుకుని సత్తా చాటవచ్చు. వివిధ విశ్వవిద్యాలయాలు వైవిధ్యమైన కోర్సులను ఈ విభాగంలో అందిస్తున్నాయి. ఇటీవలే ఎన్నో సంస్థలు ప్రకటనలూ విడుదలచేశాయి. అర్హతలు, ఆసక్తి, అభిరుచి ప్రకారం మీకు సరైనది ఎంచుకోవచ్చు.

మన దేశంలో దూరవిద్యకు తల్లి లాంటిది.. ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో). కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో ఇదొకటి. ఈ సంస్థ న్యాక్ ఏ++ గ్రేడ్‌తో ఓపెన్ యూనివర్సిటీల్లో మేటిగా గుర్తింపు పొందింది. ఇక్కడ సర్టిఫికెట్, డిప్లొమా, యూజీ, పీజీ, పీజీ డిప్లొమా, పీజీ సర్టిఫికెట్ విభాగాల్లో ఎన్నో కోర్సులు ఉన్నాయి. సాధారణ చదువులతోపాటు స్వయం ఉపాధి దిశగా అడుగులేసేలా రూపొందించిన కోర్సులు, వృత్తిలో రాణించడానికి తోడ్పడేవి, ఆసక్తి ఉన్నవారికి పరిజ్ఞానం పెంచేవి, అతి తక్కువ విద్యార్హతలతో రూపొందినవీ.. ఇలా వైవిధ్యమైన కోర్సులు ఉన్నాయి. అలాగే తెలుగు మాధ్యమంలోనూ కొన్ని కోర్సులను ఈ సంస్థ అందిస్తోంది.

సరికొత్తగా..

బీబీఏ (జనరల్), **బీఏ** (జర్నలిజం అండ్ డిజిటల్ మీడియా), **ఎమ్మెస్సీ:** జాగ్రఫీ, అప్లయిడ్ స్టాటిస్టిక్స్, జియోఇన్ఫర్మాటిక్స్, **పీజీ డిప్లొమా:** పాపులేషన్ అండ్ ఫ్యామిలీ హెల్త్ స్టడీస్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్, సర్వీస్ మేనేజ్‌మెంట్. **డిప్లొమా:** అప్లైడ్ మర్చండైజింగ్ కోర్సులను ఈ ఏడాది జులై సెషన్ నుంచి ప్రారంభించారు.

> తక్కువ మొత్తంలో ఫీజు, నాణ్యమైన స్టడీ మెటీరియల్, అందుబాటులో స్టడీ సెంటర్లు, ఆన్‌లైన్‌లో అభ్యసనకు వీలు, కాంటాక్ట్ తరగతులు, సర్టిఫికెట్‌కు గుర్తింపు, ప్రతి ఒక్కరికీ ఉపయోగపడేలా విస్తృత సంఖ్యలో కోర్సులు... ఇగ్నో ప్రత్యేకతలు. ఇందులో ఆర్ట్స్, సైన్స్, హ్యూమానిటీస్, లాంగ్వేజెస్, సోషల్ సైన్సెస్, మెడిసిన్, న్యూట్రిషన్, నర్సింగ్, అగ్రికల్చర్, లా.. . ఇలా భిన్న కోర్సులు ఉన్నాయి. పౌల్ట్రీ, డెయిరీ ఫార్మింగ్ తెలుగులోనూ అందిస్తున్నారు.

స్వయం ఉపాధికి..

డెయిరీ ఫార్మింగ్ అవేర్‌నెస్ కోర్సును తెలుగు మాధ్యమంలో అందిస్తున్నారు. పాడిపరిశ్రమపై ఆసక్తి ఉన్నవారు ఇందులో చేరవచ్చు. జంతువుల పెంపకం, రోగాల బారినుంచి వాటిని సంరక్షించడం, పాల దిగుబడి పెంచడం, దాణా ఎంచుకోవడం.. తదితరాలు ఇందులో నేర్పుతారు. ఈ కోర్సులో చేరడానికి ఎలాంటి విద్యార్హతలూ అవసరం లేదు. చదవడం, రాయడం వస్తే చాలు. కోర్సు వ్యవధి 2 నెలలు. ఫీజు రూ.1100.

డెయిరీ టెక్నాలజీ కోర్సు ఇంటర్మీడియట్ విద్యార్హతతో తెలుగు మాధ్యమంలోనూ అందిస్తున్నారు. వ్యవధి ఏడాది. కోర్సు ఫీజు రూ.15,200.

పౌల్ట్రీ ఫార్మింగ్ కోర్సు వ్యవధి 6 నెలలు. ఫీజు రూ.3600. ఎనిమిదో తరగతి విద్యార్హతతో చేరవచ్చు. ఇదే విద్యార్హతతో తేనె తయారీ కోసం బీ కీపింగ్ కోర్సు ఆంగ్ల మాధ్యమంలో అందిస్తున్నారు. 6 నెలల వ్యవధి గల ఈ కోర్సు ఫీజు రూ.1400.

దరఖాస్తులకు చివరి తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: http://ignou.ac.in/

విస్తృత స్థాయిలో..

ఎంకాం, ఎంబీఏ (పలు స్పెషలైజేషన్లు), **ఎంఎల్ఐఎస్సీ, ఎంసీఏ.**

ఎంఏ: ఉర్దూ, పొలిటికల్ సైన్స్, హిస్టరీ, సోషియాలజీ, సైకాలజీ, ఎకనామిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఆంత్రొపాలజీ, గాంధీ అండ్ పీస్ స్టడీస్, రూరల్ డెవలప్‌మెంట్, సోషల్ వర్క్, సోషల్ వర్క్ (కౌన్సెలింగ్), ఎడ్యుకేషన్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్, టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్, ఫిలాసఫీ, ఫోక్‌లర్ అండ్ కల్చర్ స్టడీస్, ఎన్విరాన్‌మెంటల్ అండ్ ఆక్యుపేషనల్ హెల్త్, సస్టయినబిలిటీ సైన్స్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్, డెవలప్‌మెంట్ స్టడీస్, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ, అర్బన్ స్టడీస్, విమెన్ అండ్ జండర్ స్టడీస్, జండర్ అండ్ డెవలప్‌మెంట్ స్టడీస్, ట్రాన్స్‌లేషన్ స్టడీస్, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్, జర్నలిజం అండ్ డిజిటల్ మీడియా, జర్నలిజం అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, డెవలప్‌మెంట్ జర్నలిజం, అరబిక్, రష్యన్.

ఎమ్మెస్సీ: ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, మ్యాథమెటిక్స్ విత్ అప్లికేషన్ ఇన్ కంప్యూటర్ సైన్స్, రెన్యూవబుల్ ఎనర్జీ అండ్ ఎన్విరాన్‌మెంట్, ఫుడ్ సేఫ్టీ అండ్ క్వాలిటీ మేనేజ్‌మెంట్.

యూజీ: బీఏ, బీకాం, బీబీఏ (రిటైల్ మేనేజ్‌మెంట్), బీఎస్సీ, బీసీఏ, బీఎల్ఐఎస్సీ, బీఏ టూరిజం స్టడీస్, బీఎస్‌డబ్ల్యూ, బీఏ ఒకేషనల్ స్టడీస్ (టూరిజం మేనేజ్‌మెంట్), బీఏ ఒకేషనల్ స్టడీస్ (మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్)

పీజీ డిప్లొమా: రూరల్ డెవలప్‌మెంట్, ఎర్లీ చైల్డ్‌హుడ్ అండ్ ఫౌండేషనల్ స్టేజ్ ఎడ్యుకేషన్, ట్రాన్స్‌లేషన్, ఇంటర్నేషనల్ బిజినెస్ ఆపరేషన్స్, అప్లయిడ్ స్టాటిస్టిక్స్, ఎన్విరాన్‌మెంట్ అండ్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్, ఎనలిటికల్ కెమిస్ట్రీ, జియో ఇన్ఫర్మాటిక్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, మెంటల్ హెల్త్, లైబ్రరీ ఆటోమేషన్ అండ్ నెట్‌వర్కింగ్, గాంధీ అండ్ పీస్ స్టడీస్, హయ్యర్ ఎడ్యుకేషన్, ఎడ్యుకేషన్ టెక్నాలజీ, స్కూల్ లీడర్‌షిప్ అండ్ మేనేజ్‌మెంట్, ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్, ప్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్, అడల్ట్ ఎడ్యుకేషన్, అర్బన్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్, డెవలప్‌మెంట్ స్టడీస్, యానిమల్ వెల్ఫేర్, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్, ఆడియో ప్రోగ్రాం ప్రొడక్షన్, డిజిటల్ మీడియా, డెవలప్‌మెంట్ కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్ మీడియా, ఫుడ్ సేఫ్టీ అండ్ క్వాలిటీ మేనేజ్‌మెంట్, అగ్రి బిజినెస్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ, ఫార్మాస్యూటికల్ సేల్స్ మేనేజ్‌మెంట్, ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్, క్రిమినల్ జస్టిస్, ఎన్విరాన్‌మెంటల్ అండ్ ఆక్యుపేషనల్ హెల్త్, ఫోక్‌లర్ అండ్ కల్చరల్ స్టడీస్, సస్టెయినబిలిటీ సైన్స్, మైగ్రేషన్ అండ్ డయాస్పరా, ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ అండ్ లా, విమెన్స్ అండ్ జండర్ స్టడీస్, బుక్ పబ్లిషింగ్, రైటింగ్స్ ఫ్రం ఇండియా, బ్రిటిష్ లిటరేచర్, ది నావెల్, రైటింగ్స్ ఫ్రమ్ ది మార్జిన్స్, అమెరికన్ లిటరేచర్, న్యూ లిటరేచర్స్ ఇన్ ఇంగ్లిష్, సోషల్ వర్క్ కౌన్సెలింగ్, హాస్పిటల్ అండ్ హెల్త్ మేనేజ్‌మెంట్, జెరియాట్రిక్ మెడిసిన్, మెటర్నల్ అండ్ చైల్డ్ హెల్త్, హెచ్ఐవీ మెడిసిన్, కంప్యూటర్ అప్లికేషన్స్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్, ఇండస్ట్రియల్ సేఫ్టీ, డిస్టెన్స్ ఎడ్యుకేషన్.

పీజీ సర్టిఫికెట్: సైబర్ లా, పేటెంట్ ప్రాక్టీస్, క్లైమెట్ చేంజ్, జియో ఇన్ఫర్మాటిక్స్, పవర్ డిస్ట్రిబ్యూషన్ మేనేజ్‌మెంట్, ఇండస్ట్రియల్ సేఫ్టీ, ఇన్వెంటరీ ప్లానింగ్ అండ్ వేర్‌హౌసింగ్ ఫర్ ఇంజినీర్స్, అగ్రికల్చర్ పాలసీ, గాంధీ అండ్ పీస్ స్టడీస్, అడల్ట్ ఎడ్యుకేషన్, ఇన్ఫర్మేషన్ అండ్ అసెస్టివ్ టెక్నాలజీస్ ఫర్ ది ఇన్‌స్ట్రక్టర్స్ ఆఫ్ విజువల్లీ ఇంపైర్డ్.

డిప్లొమా: ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్, న్యూట్రిషన్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్, పంచాయత్ లెవల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ డెవలప్‌మెంట్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, టూరిజం స్టడీస్, క్రియేటివ్ రైటింగ్ ఇన్ ఇంగ్లిష్, ఉర్దూ లాంగ్వేజ్, వాల్యూ యాడెడ్ ప్రొడక్ట్స్ ఫ్రం ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్స్, డెయిరీ టెక్నాలజీ, మీట్ టెక్నాలజీ, వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్, హార్టీకల్చర్, విమెన్స్ ఎంపవర్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్, హెచ్ఐవీ అండ్ ఫ్యామిలీ ఎడ్యుకేషన్, బీపీవో ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్, మోడర్న్ ఆఫీస్ ప్రాక్టీస్, పారా లీగల్ ప్రాక్టీస్, ఆక్వాకల్చర్, రిటైలింగ్, టీచింగ్ జర్మన్ యాజ్ ఫారిన్ లాంగ్వేజ్, నర్సింగ్ అడ్మినిస్ట్రేషన్, క్రిటికల్ కేర్ నర్సింగ్, థియేటర్ ఆర్ట్స్, వాల్యూ ఎడ్యుకేషన్, స్మార్ట్ సిటీ డెవలప్‌మెంట్ అండ్ మేనేజ్‌మెంట్.

సర్టిఫికెట్: లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్, లైఫ్ అండ్ థాట్ ఆఫ్ డా.బీఆర్ అంబేడ్కర్, పీస్ స్టడీస్ అండ్ కాన్‌ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్, ఫుడ్ అండ్ న్యూట్రిషన్, న్యూట్రిషన్ అండ్ చైల్డ్ కేర్, రూరల్ డెవలప్‌మెంట్, అపారల్ మర్చండైజింగ్, గైడెన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మొబైల్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, టీచింగ్ ఆఫ్ ఇంగ్లిష్ యాజ్ ఎ సెకండ్ లాంగ్వేజ్, ఫంక్షనల్ ఇంగ్లిష్, ఉర్దూ లాంగ్వేజ్, బిజినెస్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఫ్యాషన్ డిజైన్, సెరీ కల్చర్, ట్రైబల్ స్టడీస్, ఆర్గానిక్ ఫార్మింగ్, పౌల్ట్రీ ఫార్మింగ్, బీ కీపింగ్, విదేశీ భాషలు, ఫస్ట్ ఎయిడ్, యోగ, హెల్త్‌కేర్ వేస్ట్ మేనేజ్‌మెంట్, పెయింటింగ్, అప్లయిడ్ ఆర్ట్, థియేటర్ ఆర్ట్స్.. ఇలా ఎన్నో కోర్సులు.

> ఉపాధ్యాయులు, వైద్యులు, నర్సులు, మార్కెటింగ్ నిపుణులు, మెడికల్ రిప్రజెంటేటివ్‌లు, టూర్ ప్లానర్లు, అకౌంటెంట్లు... అన్ని వృత్తులు, రంగాలకు ఉపయోగపడే కోర్సులు లభిస్తున్నాయి. కొన్ని కోర్సులను ఆన్‌లైన్‌లోనూ ఇగ్నో అందిస్తోంది. జ్ఞాన్ దర్శన్ టీవీ ఛానెల్‌లో అన్ని కోర్సుల పాఠాలూ వీక్షించవచ్చు. దూరదర్శన్, ఎయిర్‌టెల్, టాటా స్కై, సన్ డైరెక్ట్, డిష్‌టీవీ, హాథ్‌వే.. ఇలా పలు ప్రసార మాధ్యమాల ద్వారా వీక్షించే సౌకర్యం ఉంది.

ఆంధ్రా యూనివర్సిటీ

ఈ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం యూజీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

పీజీ: ఎంబీఏ, ఎంసీఏ, ఎంకాం, ఎమ్మెస్సీ(సైకాలజీ), ఎంఏ- హెచ్ఆర్ఎం/ ఎకానమిక్స్/ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్/ ఇంగ్లిష్/ పొలిటికల్ సైన్స్/ సోషియాలజీ

యూజీ: బీఏ(హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటిక్స్), బీకాం, బీకాం(అకౌంటెన్సీ)

దరఖాస్తులకు చివరి తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: https://www.andhrauniversity.edu.in/

పాండిచ్చేరి యూనివర్సిటీ

కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో ఒకటైన పాండిచ్చేరి యూనివర్సిటీ 2023–24 విద్యా సంవత్సరానికి పలు యూజీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

యూజీ: బీకాం, బీబీఏ, బీఏ- హిస్టరీ, ఎకనామిక్స్, సోషియాలజీ, ఇంగ్లిష్, పొలిటికల్ సైన్స్, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్

పీజీ: ఎంకాం, ఎంఏ- ఇంగ్లిష్, సోషియాలజీ, హిందీ. ఎంబీఏ- మార్కెటింగ్, ఫైనాన్స్, ఇంటర్నేషనల్ బిజినెస్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, జనరల్, టూరిజం, ఆపరేషన్స్ అండ్ సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్, హాస్పిటల్ మేనేజ్‌మెంట్. ఈ సంస్థకు పర్సనల్ కాంటాక్ట్ ప్రోగ్రాం సెంటర్లు తెలుగు రాష్ట్రాల్లో.. హైదరాబాద్, విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి, విజయవాడల్లో ఉన్నాయి.

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: https://dde.pondiuni.edu.in/

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

ట్రైనీ, మేనేజ్‌మెంట్ ట్రైనీలు

న్యూఢిల్లీలోని నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్, కార్పొరేట్ ఆఫీస్ దేశ వ్యాప్తంగా ఉన్న ఎన్ఎస్‌సీఎల్ రీజినల్/ ఏరియా ఆఫీసుల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన 89 పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

- జూనియర్ ఆఫీసర్-1 (లీగల్): 04
- జూనియర్ ఆఫీసర్-1 (విజిలెన్స్): 02
- మేనేజ్‌మెంట్ ట్రైనీ (మార్కెటింగ్): 15
- మేనేజ్‌మెంట్ ట్రైనీ (ఎలక్ట్రికల్): 01
- మేనేజ్‌మెంట్ ట్రైనీ (సివిల్): 01
- ట్రైనీ (అగ్రికల్చర్): 40
- ట్రైనీ (మార్కెటింగ్): 06
- ట్రైనీ (క్వాలిటీ కంట్రోల్): 03
- ట్రైనీ (స్టెనోగ్రాఫర్): 05
- ట్రైనీ (అగ్రి. స్టోర్స్): 12

అర్హత: సంబంధిత విభాగంలో సీనియర్ సెకండరీ, డిప్లొమా, డిగ్రీ, పీజీ, పీజీ డిప్లొమా.

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ, స్కిల్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 25-09-2023.

కంప్యూటర్ ఆధారిత పరీక్ష తేదీ: 10-10-2023.

వెబ్‌సైట్: https://www.indiaseeds.com/

అంబేడ్కర్ వర్సిటీ దిల్లీలో..

న్యూఢిల్లీలోని డా. బి.ఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీ దిల్లీ 30 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

- మెడికల్ ఆఫీసర్: 01
- సెక్షన్ ఆఫీస్: 04
- సెక్యూరిటీ ఆఫీసర్: 01
- స్టాఫ్ నర్స్: 01
- సీనియర్ అసిస్టెంట్ (జనరల్, సెక్రటేరియల్ సర్వీస్ అండ్ ఐటీ): 12
- సెక్యూరిటీ సూపర్‌వైజర్: 02
- స్పోర్ట్స్ కోచ్: 02
- స్టూడియో అసిస్టెంట్: 01
- అసిస్టెంట్ (జనరల్)/ అసిస్టెంట్ కమ్ కేర్‌టేకర్/డాక్యుమెంటేషన్ అసిస్టెంట్/ అసిస్టెంట్ (సెక్రటేరియల్ సర్వీసెస్): 06

అర్హత: సంబంధిత విభాగంలో 10+2, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ, సీఏ, ఇంటర్ ఐసీడబ్ల్యూఏఐ తో పాటు పని అనుభవం ఉండాలి.

ఎంపిక: రాత పరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 08.09.2023.

వెబ్‌సైట్: https://aud.ac.in/

టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు

సైనిక్ స్కూల్ భువనేశ్వర్ రెగ్యులర్/ కాంట్రాక్టు ప్రాతిపదికన 8 పోస్టుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

- టీజీటీ-ఒడియా: 01
- మెస్ మేనేజర్: 01
- క్వార్టర్ మాస్టర్: 01
- పార్ట్ టైమ్ మెడికల్ ఆఫీసర్: 01
- కౌన్సెలర్: 01
- హార్స్ రైడింగ్ ఇన్‌స్ట్రక్టర్: 01
- పీటీఐ-కమ్ మాట్రాన్ (మహిళ): 01
- నర్సింగ్ సిస్టర్ (మహిళ): 01

అర్హత: ఖాళీని అనుసరించి టెన్త్, 12వ తరగతి, డిప్లొమా, ఎంబీబీఎస్, బీఎస్సీ (నర్సింగ్), డిగ్రీ, బీఈడీ, పీజీ, టెట్‌తో పాటు పని అనుభవం.

ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా .

దరఖాస్తుకు చివరి తేదీ: 'ఎంప్లాయిమెంట్ న్యూస్'లో నోటిఫికేషన్ ప్రచురితమైన తేదీ (26 ఆగస్టు 2023 - 01 సెప్టెంబర్ 2023) నుంచి 21 రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాలి.

వెబ్‌సైట్: https://sainikschoolbhubaneswar.org/

ఎన్ఐఏఎంటీలో..
నాన్ టీచింగ్ పోస్టులు

రాంచీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్ టెక్నాలజీ (ఎన్ఐఏఎంటీ) 29 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- సూపరింటెండెంట్: 01
- టెక్నీషియన్: 04
- సీనియర్ టెక్నీషియన్: 04
- జూనియర్ అసిస్టెంట్: 06
- సీనియర్ అసిస్టెంట్: 04
- మల్టీ టాస్కింగ్ స్టాఫ్: 10

అర్హత: పోస్టును అనుసరించి 10వ తరగతి, ఇంటర్, సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీతో పాటు పని అనుభవం.

వయసు: 30 సంవత్సరాలు మించకూడదు.

ఎంపిక: స్క్రీనింగ్ టెస్ట్, సెలక్షన్ టెస్ట్, ట్రేడ్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 06-09-2023.

వెబ్‌సైట్: https://niamt.ac.in/

ఏపీ సెంట్రల్ వర్సిటీలో టీచింగ్ ఖాళీలు

అనంతపురంలోని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ కింది టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

1. ప్రొఫెసర్(ఎకనామిక్స్): 01
2. అసోసియేట్ ప్రొఫెసర్ (సైకాలజీ/ ఇంగ్లిష్): 02

అర్హత: సంబంధిత విభాగంలో పీజీ, పీహెచ్‌డీతో పాటు పని అనుభవం ఉండాలి.

నాన్ టీచింగ్ పోస్టులు

అనంతపురంలోని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ యూనివర్సిటీ కింది నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

1. రిజిస్ట్రార్: 01
2. ఫైనాన్స్ ఆఫీసర్: 01
3. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్: 01
4. జూనియర్ ఇంజినీర్ (సివిల్): 01
5. సెక్యూరిటీ అసిస్టెంట్: 02

అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా, డిగ్రీ, పీజీతో పాటు పని అనుభవం ఉండాలి.

ఈ రెండు రకాల పోస్టులకూ...

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 09-09-2023.

దరఖాస్తు హార్డ్ కాపీని తపాలా ద్వారా స్వీకరించడానికి చివరి తేదీ: 21-09-2023.

వెబ్‌సైట్: https://cuap.ac.in/index.html

తాజా ఇంటర్నషిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

టీమ్ మేనేజ్‌మెంట్

సంస్థ: శ్రీ జెనిసిస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్
స్టైపెండ్: నెలకు రూ.4,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 8
అర్హతలు: హెచ్ఆర్ ఎనలిటిక్స్, ఎంఎస్-ఆఫీస్, ప్రాజెక్ట్, టైమ్ మేనేజ్‌మెంట్, రిక్రూట్‌మెంట్, నైపుణ్యాలు
☛ internshala.com/i/4c214d

సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్

సంస్థ: సెలిబ్రేర్
స్టైపెండ్: నెలకు రూ.6,000-10,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 8
అర్హతలు: బ్లాగింగ్, కంటెంట్ రైటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్ నైపుణ్యాలు
☛ internshala.com/i/07e760

ఫైనాన్షియల్ ఎనాలిసిస్

సంస్థ: జీన్ లిథోస్ అండ్ కంపెనీ
స్టైపెండ్: నెలకు రూ.9,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 8
అర్హతలు: ఫైనాన్షియల్ ఎనాలిసిస్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/10483e

వీడియో ఎడిటింగ్

సంస్థ: పాఠశాల స్పార్క్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: సెప్టెంబరు 7
అర్హతలు: అడోబ్ ప్రీమియర్ ప్రో, ఫైనల్ కట్ ప్రో, వీడియో ఎడిటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/8e721f

ఒత్తిడికి చెక్ పెట్టేద్దాం!

ఉదయం లేచింది మొదలు విద్యార్థులకు ఎన్ని పనులో చెప్పలేం. కాలేజీకి వెళ్లాలి. క్లాసులకు హాజరై.. పాఠాలను శ్రద్ధగా వినాలి. అవసరమైతే ట్యూషన్లకు వెళ్లాలి. ఆ తర్వాత కాస్త విశ్రాంతి తీసుకోవడానికి కూడా కుదరదు. రాయాల్సిన.. చదవాల్సిన.. పాఠాలెన్నో సిద్ధంగా ఉంటాయి. ఇలా క్షణం తీరికలేని పనులతో సతమతమవుతూ ఒత్తిడికి గురయ్యేవారిలో మీరూ ఉన్నారా?

చేయాల్సిన పనులను ఎప్పటికప్పుడు సక్రమంగా చేస్తూవుండాలి. 'తర్వాత చేయొచ్చులే' అనుకుంటూ వాయిదా వేస్తూపోతే అవి కొంతకాలానికి పెనుభారంగా తయారై ఒత్తిడిని పెంచుతాయి.

✦ ఒత్తిడి కొంతవరకూ ఫర్వాలేదుగానీ.. మితిమీరితే మాత్రం అనారోగ్య సమస్యలెన్నో చుట్టుముడతాయి. కంటి నిండా నిద్ర ఉండదు. సమయానికి ఏమీ తినాలనిపించదు. తలనొప్పీ, చిరాకు బాధిస్తాయి. అంతేకాదు- దీనివల్ల సహ విద్యార్థులు, స్నేహితులు, కుటుంబసభ్యులతో సంబంధాలూ దెబ్బతింటాయి.

✦ బాగా ఒత్తిడిలో ఉన్నప్పుడు స్నేహితులు సరదాకు ఏమైనా అన్నా.. వెంటనే అపార్థం చేసుకుని ప్రతికూలంగా స్పందించే అవకాశం ఉంటుంది. ఈ కారణంతో ఆ తర్వాత గొడవలూ జరిగే ప్రమాదం ఉంటుంది.



పదేపదే ఆలోచనలు

✦ ఒకచోట కూర్చుని.. చేయాల్సిన పనుల గురించి పదేపదే ఆలోచించడం వల్ల ఒత్తిడి మరింత పెరుగుతుంది. దీనికి బదులుగా ఆరుబయట నిదానంగా నడుస్తూ ఆలోచించడం వల్ల ఒత్తిడి కాస్త తగ్గుతుంది.

✦ చేయాల్సిన పనులు చాలా ఉండటం వల్ల.. అవి పూర్తిచేయగలమో లేదోననే అనుమానంతో చాలామంది ఒత్తిడికి గురవుతుంటారు. నిజానికి అన్ని పనులనూ ఒకేసారి చేయలేరు కదా. కాబట్టి 'అత్యవసరంగా చేయాల్సినవి', 'తర్వాత చేయదగినవి', 'ఇతరులకు అప్పగించగలిగినవి' అంటూ విభజించుకోవాలి. ఇలా ప్రాధమ్యాలను గుర్తించి, వాటిని పరిష్కరించటం మొదలుపెడితే సాఫీగా పనులన్నీ పూర్తి చేయగలుగుతారు.

✦ ఒకే సమస్య గురించి పదేపదే ఆలోచించడం వల్ల కూడా ఒత్తిడి పెరుగుతుంది. అలాకాకుండా పరిష్కార మార్గాల గురించి ఆలోచించడం మొదలుపెట్టాలి.

ప్లాన్-బి ఉందా?

✦ గిరిగీసుకుని ఒక పరిధికి లోబడి మాత్రమే ఆలోచించడం వల్ల ఒత్తిడి పెరుగుతుంది. దాన్ని దాటి బయటకు వచ్చి విస్తృతంగా ఆలోచించడం మొదలుపెట్టాలి. ఉదాహరణకు మీ దగ్గర ప్లాన్-ఎ మాత్రమే ఉంటే కాస్త ఆందోళనగా ఉంటుంది. ప్లాన్-ఎ విఫలమైతే ఏంచేయాలని ఒకసారి ఆలోచించి.. ప్లాన్-బిని సిద్ధం చేసుకోవాలి. అప్పుడు ఒత్తిడి కాస్త తగ్గుతుంది. దీనర్